విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

శ్రామిక వర్గమే ఆర్థిక వ్యవస్థకు పునాది

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : శ్రామిక వర్గంతోనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు. మేడే సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద జరిగిన మేడే కార్యక్రమంలో డేగ ప్రభాకర్, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సీపీఐ స్థూపానికి ప్రభాకర్ పుష్పమాల వేశారు. సిపిఐ పతాకాన్ని మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కులాలు, మతాలు, రంగులకు అతీతంగా జరుపుకునే కార్మి కుల పండగ మేడే అన్నారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టిందన్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ నిరంకుశ పాలనను చేస్తున్న మోడీని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓడించేందుకు ప్రజలం దరినీ చైతన్య పరచడానికి కార్మిక వర్గం అగ్రభాగాన నిలబడి ప్రతిన బూనాలని కోరారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం సాధించిన 8 గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకువస్తున్న మోడీని గద్దె దింపటమే పరిష్కారం అన్నారు. మోడీ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ ల స్థానంలో 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించేందుకు నిరంతరం ఐక్యంగా ఉమ్మడి పోరాటాలు చేయాలన్నారు. ఏఐటీయూసీ ఏలూరు కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా విక్రయిస్తూ తన సొంత ఖజానా నింపుకోవటమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా ఈ నెల 3వ తేదీన జిల్లాలో జరిగే రాస్తారోకోలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, కురెళ్ళ వరప్రసాద్, కొండేటి రాంబాబు, ఉప్పులూరి రవి, హకీమ్, నాగం అచ్యుత్, బి కృష్ణ ప్రసాద్, కోటి, పెచ్చెట్టి శ్రీను, బళ్ల కనక దుర్గారావు, సిరిసొల్ల సోమేశ్, కొల్లూరి సుధారాణి, మావూరి విజయ, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, బి శ్రీదేవి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, నిస్సి, గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : మేడే ఉద్యమ పోరాట స్ఫూర్తితో నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు ఉద్యమించాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు.సోమవారం తణుకులో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అరుణపతాకాలు ఆవిష్కరించి ప్రదర్శన నిర్వహించారు. తొలుత సీపీఐ కార్యాలయం వద్ద భీమారావు అరుణపతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ దేశంలో మునుపెన్నడూ లేని రీతిలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు తీరని ద్రోహం తలపెట్టింద న్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడమే కాకుండా కార్పోరేట్ లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారన్నారు. మేడే పోరాటస్ఫూర్తితో కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని భీమారావు కోరారు.సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు ఐక్య పోరాటాలతో త్రిప్పి కొట్టాలన్నారు.కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, సమానపనికి సమానవేతనం,కనీస వేతనం 26 వేలు సాధనకు పోరాటాలే శరణ్య మన్నారు.మేడే ప్రదర్శనకు ఏఐటీయూసీ నాయకులు తమ్మలపల్లి శ్రీనివాస్, దాకే ముసలయ్య, దేవ పెద్దిరాజు, అట్రు వెంకట్రావు, పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్, బొంగు శ్రీరామ్మూర్తి, రమణ,బోడపాటి నారాయణ, లక్ష్మీ, పి.జ్యోతి బాబు,మందుల ముత్తయ్య, కె.రవికుమార్, సీపీఐ నాయకులు బొద్దాని మురళి,రాజశేఖర్ పతి, నూనె రాధాకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.

ఏలూరు నగరంలో : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137 వ మేడే కార్యక్రమాన్ని ఏలూరు నగరంలో ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఏలూరు మెయిన్ బజార్ జలవాని సెంటర్లో జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం జరిగింది. ఏఐటి యుసి పతాకాన్ని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జరిగిన సభకు జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షుడు పుప్పాల కన్నబాబు అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం నాయకులు మారిన వెంకట్రావు వంగలపూడి గంగరాజు పి శ్రీనివాసు ఎస్ సోమేశ్వరరావు తదితరులు మాట్లాడారు. కోట దిబ్బ ఎస్సార్ వన్ వద్ద జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జరిగింది. మేడే జెండాను యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆవిష్కరించారు. మే డే ప్రాముఖ్యతను బండి వెంకటేశ్వరరావు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు వివరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి. నారాయణరావు, ఎస్ శ్రీనివాసు, డి. వెంకటేశ్వరరావు, ఎస్ఎంవి సుబ్బారావు పాల్గొన్నారు. ఓఎంహెచ్‌ఏ సెంటర్లో అత్తులూరి సర్వేశ్వరరావు స్థూపం ఏలూరు పట్టణ పొగాకు పని వారల సంఘం ఆధ్వర్యంలో మే డే జరిగింది. ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఎం. కృష్ణ చైతన్య కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జోగి నాగేశ్వర రావు, కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి సిహెచ్ కుర్మారావు, చిన్నారావు, కె రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఏలూరు దక్షిణ వీధి సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం జరిగింది. సిపిఐ పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. స్థానిక 36వ డివిజన్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం జరిగింది. సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు కడుపు కన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బల్ల కనక దుర్గారావు అధ్యక్షత వహించారు. సీనియర్ న్యాయవాది వాకాడ రాజారావు మే డే ప్రాముఖ్యతను వివరించారు. ఏపీ ప్రజానాట్య మండలి గాయకులు తమ్మ విశ్వేశ్వరరావు విప్లవ గేయాలు పాడారు. ఈ కార్యక్రమంలో యర్రా వెంకటేశ్వర్లు, గేదెల నాగేశ్వరరావు, కనకంజగన్, సిహెచ్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు. వృద్ధాప్యంలో ఉన్న నలుగురు రిక్షా కార్మికులను సత్కరించారు.

పాండురంగ థియేటర్ సెంటర్లో :ఏలూరు మాజీ ఎమ్మెల్యే అత్తులూరి సర్వేశ్వరరావు విగ్రహం వద్ద జరిగిన మేడే వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడారు. సిపిఐ

ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ సీపీఐ కార్మికుల, ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో ముందుంటుందని తెలిపారు.ఏలూరు నగరంలో 16వ డివిజన్ అరుంధతి పేటలో ఏరియా కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి సుధారాణి, పాలతూము సెంటర్ లో సిపిఐ సీనియర్ సభ్యులు కొండేటి రాంబాబు, సత్రంపాడు శాఖలో సిపిఐ సీనియర్ సభ్యులు చింతల దాలినాయుడు,కంద్రిక గూడెం సెంటర్ లంకా జయబాబు, రాణి నగర్ శాఖలో మావూరి విజయ, కొత్తపేట శాఖలో సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి పాల బలరాం, లైసెన్స్ పోర్టర్స్ శాఖలో హేమ శంకర్, రైల్వే స్టేషన్ మదర్ థెరీసా ఆటో స్టాండ్ వద్ద రాజు, కాశీ కృష్ణ,సుబేదార్ ఖాన్, ఆర్.ఆర్. పేట స్ఫూర్తి భవన్ వద్ద జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పార్టీ పతాకాలను ఆవిష్కరించి మేడే పండుగను ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యురాలు లక్ష్మీ ఇందిరా, బోను లోకేష్, వెంకటేశ్వరరావు కొండేటి రాంబాబు, ఉప్పులూరి రవి తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : సిపిఐ ఏఐటియుసి మండల కమిటీల ఆధ్వర్యంలో చింతలపూడి మండలంలో, పట్టణంలో 137 వ మేడే ఉత్సవాలు ఘనంగా

జరిగాయి. చింతలపూడి పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను మున్సిపల్ కార్మికులు వెలగాడు అనురాధ, టౌన్ ముఠా వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద, ఏఐటియుసి జెండాను గొల్లమూడి రమేష్ ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద, ఏఐటీయూసీ జెండాను రాజు బోయిన వెంకటేశ్వరరావు, సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సిపిఐ కార్యాల యం పైన జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే జానీ ఆవిష్కరించారు. ముందుగా పాత బస్టాండ్ నుంచి సిపిఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభకు గంధం అంజమ్మ అధ్యక్షత వహించగా మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు తొర్లపాటి బాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాస్తారోకో కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు దొంతా కృష్ణ మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని మాట ఇచ్చిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని విస్మరించారని తక్షణం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎం నాగేశ్వరావు ,తొర్లపాటి రాజు, పుప్పాల సత్యనారాయణ, పట్నాల రామిరెడ్డి, కోటయ్య, వెలగాడి రాము తదితరులు పాల్గొన్నారు. చింతలపూడి మండలంలో పాత చింతలపూడిలో బోదా వజ్రం, లాజరు రేచర్లలో, కంచర్ల గురవయ్య ఇస్తరాకులు వెంకటేశ్వరరావు, గణిజర్లలో సర్వేశ్వరావు చేపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంటపల్లిలో :ఎర్రగుంటపల్లిలోని మృతవీరుల స్మారక స్థూపం వద్ద పుల్లూరి సోమశేఖరా చార్యులు, కారుమూడి సత్యనారాయణ రెడ్డి, స్మారక స్థూపం వద్ద

తలారి గంగరాజు, ఏఐటీయూసీ స్తూపం వద్ద జంగా రామచంద్రారెడ్డి, పతాకావిష్కరణ చేశారు .మన్యం రాజు స్తూపం వద్ద పెన్మత్స రామరాజు, మద్దిముత్తన గూడెం వద్ద మింటిమి సువర్ణ రాజు, పతాకావిష్కరణలు చేశారు.

ఏలూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ సర్కిల్ కార్యాలయాల వద్ద ఏఐటియుసి పతాక ఆవిష్కరణ

జరిగింది.3 వ సర్కిల్ మాస్టర్ కార్యాలయం, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ పతాకావిష్కరణ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. 5 వ సర్కిల్ ఆఫీసు చాపల చెట్టు సెంటర్ ఏఐటీయూసీ పథకావిష్కరణ ఏలూరు యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు ఆవిష్కరించారు. 6 వ సర్కిల్ వంగాయగూడెం సెంటర్ వద్ద ఏఐటియుసి పతాకాన్ని శానిటరీ మేస్త్రి మధు ఆవిష్కరించారు. శనివారం పేట 9 వ సర్కిల్ ఆఫీస్ చెన్న నాగమణి, ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. మేడే కార్యక్రమంలో ఏలూరు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యలగాడ శివకుమార్, ఉపాధ్యక్షులు బంగారు దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శి దొడ్డి గార్ల నాగబాబు, ఏలూరు యూనియన్ కౌన్సిల్ సభ్యులు బంగారు మల్లేశ్వరరావు, చెన్నై పెద్దిరాజు, కిలారి వెంకన్న బాబు, పేదారి వంశీ,బంగారు గణేష్, బండి సురేష్, గంట జానకిరామ్, మోటూరి రవి, తంగళ్ళ ఉమా,వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో: శ్రామిక విజయానికి చిహ్నం మేడే అని, కార్మికులు సాధించుకున్న హక్కులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకెళ్లు వేస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి విమర్శించారు. సోమవారం కుక్కునూరు, సీతారామ నగరం,

పెదరావిగూడెం గ్రామాల్లో 137వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఏఐటియుసి జిల్లా నాయకులు కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయులు పోరాటాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం చట్టం చేశారన్నారు. సిపిఐ కుక్కునూరు మండల సమితి కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు, దివంగత నేత అయితా శంకరయ్య స్మారక స్థూపం వద్ద ఏఐటీయూసీ నాయకులు కొన్నె లక్ష్మయ్య, అరుణ పతాకాలు ఆవిష్కరించారు. సీతారామ నగరం గ్రామంలో సిపిఐ నాయకులు మడిపల్లి రమణయ్య , పెద్ద రావి గూడెం గ్రామంలో సిపిఐ నాయకులు పల్లెల బిక్షం , బరపటినగర్ గ్రామంలో సోడె నాగేష్ మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, వరకా శ్యామల,కొన్నె లక్ష్మయ్య, కూరాకుల బాబురావు,నకిరికంటి నాగరాజు, వరసా పాపారావు, వరసా నాగేశ్వరరావు, ఎకో సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద కార్మిక దినోత్సవం మే డే ను సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మండలంలో వివిధ గ్రామాలలో నిరుపేద ప్రజలకు

ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పోడు భూములు, ఇప్పించిన ఘనత సిపిఐదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తాడిగడప అంజనేయరాజు, వెలగల రామారావు, మట్టా రామకృష్ణ, ఎస్ గిరి, వెలగల నాని, రాంబాబు ,గోపాలం ,మహేష్, స్వాగత్ టైలర్ ఖసిం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తణుకులో :సంపదను సృష్టించే కార్మికులు పేదలుగా సంపదను దోచుకునే పెట్టుబడిదారులు

కుబేరులవుతుండడం దేశానికి క్షేమకరం కాదని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్ అధ్యక్షులు డివివియస్ వర్మ అన్నారు. మేడే సందర్భంగా సోమవారం తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సభలో వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంపన్న వర్గాలకు అనుకూలంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న పాలనాపరమైన విధానాలు ఫలితంగానే సంపద కొద్దిమంది వద్దే కేంద్రీకృతం అవుతుందన్నారు. తొలుత యూనియన్ ఉపాధ్యక్షుడు కోనాల భీమారావు ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్,పి.దత్తాత్రేయ ప్రసాద్, దేవ పెద్దిరాజు,అనంత త్రివిక్రమ్, పి.భాస్కరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో :ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నాశనం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని సీపీఐ మండల కార్యదర్శి జే.వి. రమణ రాజు అన్నారు.మేడే సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎం.పాండు రంగారావు జెండా ఆవిష్కరించారు.పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వరరావు జెండా

ఆవిష్క రించారు.మున్సిపల్ కార్యాలయం వద్ద జెవి.రమణ రాజు,సంత మార్కెట్ లో కే . విగ్నేష్ , మొగళ్ళపు వీరన్న స్థూపం వద్ద కుంచె వసంత రావు,ఇంద్రజిత్ గుప్తా నగర్‌లో పెద అప్పలరాజు,గరుడ పక్షి నగర్‌లో చిలంతరాజుల శ్రీను,ఏరియా ఆసుపత్రిలో జుజ్జవరపు దుర్గారావు, పంగిడిగూడెంలో నంబూరి ఆనంద రావు,పేరంపేటలో చిలపరెడ్డి వెంకట రెడ్డి లక్కవరంలో గోలిమే బాలయేసు, గొల్లగూడెంలో చాకిరి సోమరాజు జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కుంచే వసంత రావు,మండల కమిటీ సభ్యులు గొలిమే బాలయేసు, కలపాల శ్రీ రాములు, చాకిరి సురేష్, చిలాంతరాజుల శ్రీను, జగన్నాథ లక్ష్మణ్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాండురంగ రావు,కేవీ.రావు,ఏరియా ఆసుపత్రి నుండి సంజీవ్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నుండి ఇంగుర్తి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో :కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ ఉండి

మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు కోరారు. ఉండిలో సీపీఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో పలు సెంటర్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. .మేడే వేడుకలకు సీపీఐ నాయకులు పూసపాటి వెంకట్రామ రాజు, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, తమరాని శ్రీనివాస్, కొడమంచిలి రమేష్, ఎఐటియుసి నాయకులు పతివాడ గణపతి, పున్నాని అప్పారావు, బందారి వాసు,బైరెడ్డి వెంకట్రావు, కోటిపల్లి అచ్చిరాజు తదితరులు నాయకత్వం వహించారు.

పెంటపాడులో: మండలంలోని పెంటపాడు, ఆకుతీగపాడు, బిల్ల గుంట, రాచర్ల, మీనవలూరు, రావిపాడుగ్రామాలలో జెండా ఆవిష్కరణలు జరిపారు. మండల కేంద్రమైన పెంటపాడు గేటు సెంటర్ లో

సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో బండారు శ్రీనివాస రావు, కొణతాల నాగరాజు, దిద్దే నాగేశ్వరరావు, మార్ష్ శేఖర్, కే రాజు, వై శ్రీనివాస్, ఎం పోతురాజు, కే సుబ్బారావు తదితరులు పాల్గొని జండాలను ఆవిష్కరించారు.

నరసాపురంలో:కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి చట్టాలు తెచ్చుకున్నా, అమలు చేయటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ

పోరాటాలు చేయవలసి వస్తోందని సీపీఐ నాయకులు నెక్కంటి క్రాంతి కుమార్, ఆరేటిమృత్యుంజయ రావు అన్నారు. నరసాపురం పట్టణం, రూరల్ మండలాల్లో పలుచోట్ల మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు, జక్కంసెట్టి రామకృష్ణ నీలాపు నర్సింహారావు గుమ్మళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తణుకు భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో : తణుకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు జెండా

ఎగురవేశారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కార్మికుల హక్కులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీల స్వామి, సాతి రెడ్డి హరి, కె.సత్తిబాబు,పెద్దపాటి రవి, గంటా శ్రీనివాస్, కొప్పాల సుబ్బారావు, తదితర కార్మిక సోదరులు పాల్గొన్నారు.

తణుకు ఏరియా సమితి ఆధ్వర్యంలో : కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సీపీఐ తణుకు ఏరియా కన్వీనర్ టి. అప్పలస్వామి డిమాండ్ చేశారు. తణుకు మండలం దువ్వ గ్రామంలో మేడే పురస్కరించు

కుని పతాకాన్ని గ్రామ పారిశుధ్య కార్మికుడు మాదుగుల కొండ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: చికాగో కార్మికుల ప్రాణార్పణతో ఆవిర్భవించిన మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలు సాగించాలని భీమవరం ఏరియా ఎఐటియుసి కార్యదర్శి చెల్లబోయిన రంగారావు

పిలుపునిచ్చారు. భీమవరంలో చినరంగనిపాలెం, శ్రీనివాసా సెంటర్, మున్సిపల్ వర్కర్స్ కాలనీ, మున్సిపల్ కార్యాలయం, ప్రకాశంచౌక్ తదితర ప్రాంతాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించి ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావు, బంగారు శివ, నీలాపు శ్రీను, సత్యనారాయణ, నీలాపు దుర్గారావు, ఆశీర్వాదం, ఆకల రాము, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్‌లో : మేడే స్ఫూర్తితో కార్మికులు తమ

హక్కులు సాధించుకోవాలని ఎ.పి.ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ పిలుపునిచ్చారు. మేడే వేడుకలను భీమవరం రూరల్ కొత్తపూసలమర్రు, నాగిడిపాలెం, దేగాపురం, కోమటితిప్ప తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు అధ్యక్షతన కొత్తపూసలమర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీతారాం ప్రసాద్ మాట్లాడారు. నాయకులు వాటాల రాధాకృష్ణ, తిరుమాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

తాడేపల్లిగూడెంలో: సిపిఐ పట్టణ కార్యాలయం కపర్ది భవనం లో సీనియర్ నాయకులు అల్లం రాము జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ

కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడిన రోజు మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం రాము, వడ్డది మేరీ, తాడికొండ గంగ భవాని , యేసురాజు, రావూరి బాబీ, కుమార్ ,కొడవలి ప్రసాద్ ,కొడవలి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో: మే డే స్ఫూర్తితో భారతదేశంలో కార్మిక పోరాటాలకు పదును పెట్టనున్నామని ఏఐటియుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు పేర్కొన్నారు. మే డే సందర్భంగా నూజివీడు పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే

ప్రదర్శనలు, జండా ప్రతిష్టాపన కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివిధ కార్మిక కూడళ్ళవద్ద, పారిశ్రామిక సంస్థల ముందు, ప్రభుత్వ రంగ సంస్థల వద్ద మేడే సందర్భంగా యూనియన్ పతాకాలను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. దేశంలో తొలి కార్మిక సంఘం ఎఐటియుసి స్థాపించిన తరువాత అశేష త్యాగాలతో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకున్నదన్నారు. ఆ హక్కుల పరిరక్ష ణకు కార్మిక వర్గం సంఘటితం కావాలని ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నూజివీడు రైస్ అండ్ ఆయిల్ మిల్ ముఠావర్కర్ యూనియన్, హెచ్.పీ గ్యాస్ ఎంప్లాయిస్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, సివిల్ సప్లై కార్పొరేషన్ ముఠా యూని యన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, కోరమండల్ పెయింట్స్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తదితర సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలను నూజివీడులో నిర్వహించారు. సాయంత్రం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన నూజివీడు పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు అక్కినేని రాజా, కార్యదర్శి చాట్ల పుల్లారావు, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాసరావు, పీకే ప్రసాద్, బోను చంద్రరావు, మాదిరెడ్డి శ్రీనివాసరావు, కే వేణుగోపాల రావు, కోరిపల్లి కృష్ణ, రోజా, పద్మ, రమాదేవి,పి లక్ష్మణ, హరిబాబు, ఇస్సాకు, పుల్లారావు,బలరాం, నాగేంద్ర రావు, నాగేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. పట్టణంలోని అన్ని కూడలి ప్రాంతాలలో ఏఐటియుసి అరుణ పతాకాలతో అలంకరించారు.

కామవరపుకోటలో : దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు నరేంద్ర మోడీ హక్కులను కాలరాస్తూ సంపన్న వర్గాలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు విమర్శించారు. కామవరపుకోట

సెంటర్లో సిపిఐ జెండాను టీవీఎస్ రాజు ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలమాల శ్రీనివాసరావు, జి సత్యనారాయణ. వివి రాఘవులు, కే వెంకటేశ్వరావు, దొడ్డకుల నారాయణ రావు, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో : మండలంలో సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు, భూదేవిపేట, రెడ్డిగూడెం, ఇప్పలగుంపు, పూచిరాల, మద్దిగట్ల గ్రామాల్లో సిపిఐ జెండా ఆవిష్కరించారు. మల్లారం శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్థూపాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ జెండా

ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిస రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు సన్నేపల్లి

సాయిబాబు, కారం ధారయ్య, కరటం వెంకటేశ్వర్లు, రామవరం ఉప సర్పంచ్ కంగాల రమాదేవి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు, మడకం దుర్గారావు, రాజులు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెంలో : మేడే వేడుకలను లింగపాలెం మండలంలో ఘనంగా జరిపారు. రంగాపురంలో స్థానిక ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో

ఎఐటియుసి అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, చింతలపూడి ఏరియా అధ్యక్షుడు టి.వి.ఎస్. రాజు, కార్యదర్శి బుచ్చిబాబు పాల్గొని పతా కాన్ని ఆవిష్కరించారు. ధర్మాజీగూడెం, లింగ పాలెంలో హమాలీల ఆధ్వర్యంలో మేడేను నిర్వహిం చారు. ఈ రెండు గ్రామాలలో పతాకావిష్కరణ చేశారు.

ముసునూరులో : ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా ముసునూరు మండలం చింతలపల్లి గ్రామంలో ఈదర నారాయణరాజు సుగసాని విశ్వేశ్వర స్మారక స్థూపం దగ్గర సిపిఐ నాయకులు పిల్లి రాజరత్నం జందావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా

సిపిఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వాన్ని 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించేందుకు ప్రజలను చైతన్య పరచ డంలో కార్మిక వర్గం అగ్ర భాగాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రమేష్ ,బొద్దు కోళ్ల దాసు, తదితరులు పాల్గొన్నారు. వేల్పుచర్ల గ్రామంలో అబ్బినేని విమలక్క స్తూపం దగ్గర గ్రామ శాఖ కార్యదర్శి అబ్బూరి రంగారావు, చిన్నం వీర్రాజు జండా ఆవిష్కరణ చేశారు. గుడిపాడు గ్రామంలో చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయం దగ్గర రాయింకుల లక్ష్మణరావు, చలసాని జగన్ తదితరులు పాల్గొన్నారు. హరిజనవాడలో గ్రంథాలయం దగ్గర కర్ర రామకృష్ణ సంచన నాగార్జున, అశోక్ కుమార్, సుబ్బారావు, అలెగ్జాండర్, తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు. చెక్కపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర కూచిపూడి నాగేశ్వరరావు, జండా ఆవిష్కరణ చేశారు.

హక్కుల్ని కాపాడుకునేందుకు పోరాటాలు

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కార్మికవర్గం సమరశీల పోరాటాలను కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. కార్మికోద్యమనేత అమరజీవి ఎం.వి.ఎస్.కపర్థి శతజయంతి , తాడేపల్లిగూడెంలో తొలి మేడే నిర్వహించి ఎనభైఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ సోమవారం ఏర్పాటు చేసిన "కార్మిక కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ అధ్యక్షత వహించారు. తొలుత ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. రవీంద్రనాథ్ సభలో మాట్లాడుతూ రాష్ట్ర కార్మికోద్యమ అగ్రనేతలలో ఒకరైన అమరజీవి కామ్రేడ్ కపర్ది శతజయంతి ఉత్సవాలను తాడేపల్లిగూడెంలో ఏడాది పొడ వునా నిర్వహించాలని తలపెట్టడం అభినంద నీయ మన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికవర్గం సంపదలో తనవంతు వాటా పొందాలంటే ప్రస్తుత సామాజిక వ్యవస్థ మారాలని అన్నారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు , ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు పదాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , కపర్ది తనయుడు మండలపర్తి జగన్ మోహన్ , తదితరులు మాట్లాడారు. అమరజీవి కపర్దితో కార్మికోద్యమంలో కలిసి పనిచేసిన గురువు సూర్యారావు కాకి వీరమ్మ , యర్రగోగుల వీర్రాజు, మాదాసు సత్యనారాయణను రవీంద్రనాథ్ సన్మానించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s. Incred Financial Services Limited విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు నగరం, తూర్పు వీధి, డోర్.నెం. 7సి-10-28 కాపురస్తులు తోట శ్రీనివాసరావుగారి కుమారుడు రాకేష్ గారు దిగువ షెడ్యూల్లు దాఖలా ఆస్తిని డిటో గ్రామ కాపురస్తుడు తోట లక్ష్మి గారి వద్ద నుండి ది.14-03-2022న దఖలు దస్తావేజు నెం. 2947/2022 యస్.ఆర్.ఓ. ఏలూరు ద్వారా సంక్రమించి సర్వ హక్కులతో అనుభవించుచున్నారని సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అనగా 7259/2009, 2548/1994 మరియు 2555/1994 లకు ది.04-04-2022న ఏలూరు 1వ టౌను పోలీసు వారి వద్ద నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ MLD012200170905 గా పొంది యున్నారని మరియు ద.నెం.978/1961 మరియు 3765/1967 కూడా పోయినవని దొరికియుండలేదని చెప్పి యున్నారు. కావున నాక్లయింటు సదరు తోట రాకేష్ గారికి ఋణం మంజూరు చేయుచున్నందున సదరు షెడ్యూల్లు ఆస్తిపై దాని, మంజూరుచేయు ఋణముపై గాని, పోయిన దస్తావేజుల పైగాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:పశ్చిమ గోదావరి డి॥, ఏలూరు సబ్.డి॥&నగరం, తూర్పువీధి చాటపర్రురోడ్డు, మునిసిపల్ సి-వార్డు లోని టి.యస్.నెం.1781లో దాఖలా చ.గ.273-1-0లలో చ.గ. 104-6లు అనగా 87-45చ.మీల స్థలమునకు అసిసెమెంటు నెం.1075000297రుగా మున్సిపల్ వారికి పన్ను చెల్లించు చున్న డోరు.నెం. 7సి-10-22రులోని గ్రౌండ్, ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్స్ గల ఆర్.సి.సి.డాబా బిల్డింగ్ వగైరా ఆస్తికి **హద్దులు: తూర్పు:**తాండ్రంగి అప్పారావుగారి ఆస్తి,**దక్షిణం:**మున్సిపల్ రోడ్డు, **పడమర:**తాండ్రంగి ధర్మరాజు గారి ఇంటి గోడ, **ఉత్తరం:** యల్లపు చిన్నా గారి ఇంటి స్థలం.

సాంబేలు అంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ తేది: 01-05-2023

ఫ్లెక్సీలు,బ్యానర్లు, హోర్డింగులను తొలగించండి

స్పందన అర్జీలో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు,మండవల్లి,ముదినేపల్లి, కలిదిండి మండ లాల్లో రహదారుల వెంట కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు,బ్యానర్లు, హోర్డింగులను వెంటనే తొలగించి, వారిపై వెంటనే చట్టపరమైన చర్య లు తీసుకోవాలని(సిఎన్ఆర్ గార్డెన్లో సోమవారం జరిగిన స్పందన కార్య క్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న

వెంకటేష్ కు ప్రజాస్వా మ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్. ఎస్.భాస్కరరావు అర్జీ ఇచ్చి విజ్ఞప్తిచేశారు. ఈ సంద ర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ నూతన సంవత్స రం,సంక్రాంతి పండుగ, క్రిస్టమస్, తదితర పండగల కు,వివిధ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం,వివిధ రాజకీయపార్టీల నాయకులు,వ్యాపారస్తులు, ప్రజలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను,నెలల తరబడి తొలగించ టం లేదన్నారు.ముఖ్యంగా కైకలూరులో ఏలూరు రోడ్డు నుండి జాన్ పేటవరకు అడుగడుగున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సంబంధిత అధికారులు తొలగించకపోవడం దారుణ మన్నారు. ఈదురు గాలులకు ప్రయాణికుల పైపడి గాయపడు తున్నారని, బ్యానర్ల ఏర్పాటువల్ల వివాదాలు, ఘర్ష ణలు జరుగు తున్నాయని, అధికారులు వెంటనే వీటిని తొలగించి ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్జీ పై సంతకం చేసిన వారిలో టి.అప్పారావు, కె.మా ర్కురాజు కే.సూర్యరావు తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీవారి ధ్వజారోహణ

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి వైశాఖమాస తిరుకళ్యాణమహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ధ్వజారోహణం అంటే జరిగబోయే శ్రీవారి కళ్యాణమహోత్సవానికి సర్వదేవతలను ఆహ్వానించే కార్యక్రమం. ముందుగా శ్రీవారి ఆలయానికి ముందున్న ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హంసవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-మండవల్లి: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో 2006నుండి 2010 వరకు ఆరవ తరగతినుండి పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండవల్లి హైస్కూలులో ఉత్సాహభరితంగా జరిగింది. స్నేహితు లందరు ఒకేచోట చేరి కుశల ప్రశ్నలు వేసుకుని నాటి తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను

సన్మానించుకుని వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు హైస్కూలు హెచ్ఎం.జి.వెంకటేశ్వరరావు,సర్పంచ్ మెండా ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఎండల్లో వర్షాలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎడతెరిపిలేకుండా వర్షం పడింది. దాదాపు ఆరు దుక్కులు వర్షపాతం నమోదైంది. వర్షంతో వాతావరణం చల్లబడింది. ఎండల్లో కురిసిన వర్షంతో ప్రజలు చల్లదనంతో ఉపశమనం పొందారు. భారీగా వర్షం పడటంతో దాళ్వా వరి కోతలకు ఆటంకం ఏర్పడిందని రైతులు తెలిపారు. అధిక వర్షం వల్ల మెట్ట ప్రాంతానికి ప్రయోజనం కలిగిందని ప్రజలు అంటున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - లింగపాలెం : రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేస్తున్న ధర్మాజీగూడెంలోని కర్పూరం పురుషోత్తాన్ని విజిలెన్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి 1250 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ

దాడిలో విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లయి గోదాముకు తరలించారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దాడి వివరాలను సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ షేక్ జరీనా వెల్లడించారు.

విందు, సన్మానాలను బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మేడే సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక ఆలపాటి గంగా భవానీ కళ్యాణ మండపంలో మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన సన్మాన,భోజన కార్యక్రమాన్ని పట్టణంలోని మున్సిపల్ కార్మికులు బహిష్కరించారు.తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లు ఏఐటియుసి,సీఐటీయూల ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం సమర్పించామని తమ సమస్యలు పరిష్కారం చేయకుండా చేసే సన్మానాలు తమకు అవసరం లేదని తేల్చి చెప్పారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద కార్మికులు స్వయంగా యూనియన్ తరపున భోజన ఏర్పాట్లు చేసుకున్నారు.ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) అధ్యక్ష,కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వర రావు, కునపాముల విఘ్నేష్, సీఐటీయూ అధ్యక్ష,కార్యదర్శులు బర్రె బాలరాజు,గొన్నూరి లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. మే 10 వ తేదీ లోగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే మే 10 వ తేదీ నుండి దశల వారీగా ఉద్యమం చేపడతామని ముందు గానే కమీషనర్ కు వినతి పత్రం ద్వారా తెలియచేశామని పేర్కొన్నారు.

సంచుల కోసం రైతుల ధర్నా

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం లో రైతులకు ధాన్యం నింపేందుకు సంచుల కోసం సొసైటీ సేల్స్ పాయింట్ వద్ద సోమవారం ఆందోళన ధర్నా నిర్వహించారు. ఈ గ్రామంలో పండిన పంటకు 3,59,000 సంచులు కావాల్సి ఉంది .ఇంత వరకు

1,50,000 సంచులు మాత్రమే ప్రభుత్వం నుంచి ఇచ్చారు . మిగతా సంచులు కోసం రైతులు ఎగబడ్డారు. అసలే వాతావరణ బాగకపోవడం వర్షాలు కారణంగా ధాన్యం రాశు లు నీళ్లలో మునిగిపోయాయని సంచులు కావాలని గొడవ చేశారు.

రైతులకు వ్యవసాయ అధికారి సూచనలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలంలో సుమారు 70% కోతలు పూర్తి అయ్యాయని ఇందులో 8,430 టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. సోమవారం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మిగతా ధాన్యం రాశులుగా గాని లేదా సంచుల్లో

గాని ఉంటే ఏదైతే రాశులుగా ఉన్నదో ఆ ధాన్యాన్ని బరకాలతో కప్పి ఉంచాలని, ఒకవేళ ఈ వర్షాలకు కింద నుంచి నీరు వెళ్లి తడిస్తే అటువంటి పరిస్థితుల్లో రైతులు ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని చల్లినట్లయితే మొలక రాకుండా నివారించి ధాన్యాన్ని కాపాడవచ్చునని అన్నారు.అలాగే గాలికి ఎక్కడైనా వరిచేలు నేలకొరిగినట్లయితే వాటిని జడలు కట్టుకోవాలని చెప్పి ఆయన తెలిపారు.

ఏలూరు స్పందనలో 59 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: స్పందనలో వివిధ సమస్యల పరిష్కారం కోసం అందిన అర్జీలను సంతృప్తికరంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి అధికారులను ఆదేశించారు. కైకలూరు లో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించడం అయినప్పటికీ ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏలూరు గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ లతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి ప్రజల నుంచి స్పందన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఎవిఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 59అర్జీలు అందాయన్నారు. స్పందన అర్జీల పరిష్కార తీరును క్షుణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా ఉండాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారుల వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర -భీమవరం : అర్జీల పరిష్కారంలో అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ సుందర్ రెడ్డి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు

మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్క రించాలని జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని జిల్లా జాయింటు కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో భూసమస్యలు,రేషన్ కార్డులు ,పింఛన్లు, హౌసింగ్, భూమి తగాదాలు,వ్యక్తిగత సమస్యలు,మా భూములకు కొలతలు కొలిపించండి తది తర సమస్యల పై వినతులు అందాయి. స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జి వి మల్లిఖార్జున రావు, జిఎస్ డబ్ల్యూఓ కె.సి.హెచ్ అప్పారావు , డి యస్ పి బి.శ్రీనాథ్ లు పాల్గొని ప్రజల నుంచి 72 అర్జీలు స్వీకరించారు.

కైకలూరు నియోజకవర్గ జిల్లాస్థాయి స్పందనలో 273 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిపాలనాపరమైన శాఖల సమస్యలపై ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా

కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కైకలూరు నియోజకవర్గ పరిధిలో ఏలూరు రోడ్డులో ఉన్న సిఎన్ఆర్ గార్డెన్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ జిల్లాస్థాయి అధికారులతో స్పందన కార్యక్రమం కైకలూరు ప్రధాన మండల కేంద్రంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ , జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిఆర్ డిఏ పిడి విజయరాజు, ఆర్డిఓ కె. పెంచల కిషోర్, డిఎఫ్ఓ(టెరిటోరియల్) రవీంద్రనాద్ దామాతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ స్పందనలో కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ స్పందన కార్యక్రమంలో ఎన్ హెచ్ 165 రహదారికి సంబంధించిన నష్టపరిహారంపై ఎక్కువ అర్జీలు వచ్చినట్లు తెలిపారు. స్పందన కార్యక్రమానికి 273 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

విశాలాంధ్ర-భీమవరం: ఇంటర్మీడియట్ తప్పిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత ప్రిన్సిపాల్స్‌ను

ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆర్ ఐ ఓ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశమై ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తప్పిన విద్యార్థులకు అవగాహన కల్పించి ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సప్లిమెంటరీ పరీక్షల్లో వారు ఉత్తీర్ణత చెందడానికి మోడల్ పేపర్లను అందజేయడం, చదివినది రాయించడం తదితర ప్రత్యేక చర్యలు తీసుకొని ఉత్తీర్ణతకు దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య ఆర్ ఐ ఓ కె.చంద్రశేఖర్ బాబు, డిఐఈఓ కె.వి సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవన విధానంతో ఊపిరితిత్తుల వ్యాధులు దూరం

విశాలాంధ్ర - కాకినాడ : ఆరోగ్యకరమైన జీవిత విధానాలతో ఊపిరితిత్తుల వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు, విశ్రాంత వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు పేర్కొన్నారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవం

సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబ్బసాన్ని అదుపు చేసుకోవడానికి కంట్రోలర్ థెరపీ ప్రాముఖ్యత వహిస్తుందన్నారు. ఊపిరితిత్తి అత్యంత సున్నితమైన మరియు దుర్బలమైన అవయవాలలో ఒకటి. పలు రకాల వ్యాధులకు కారణమవుతుందన్నారు. ఉబ్బసం (ఆస్తమా) గాలి పీల్చుకోవడంలో ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. తీవ్రమైన కేసులలో ఇది ప్రాణాంతకమైనది కూడానని ప్రపంచ వ్యాప్తంగా 339 మిలియన్ ప్రజలు ఉబ్బసంతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ సంఖ్య పెరిగిపోడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరణాలకు దారితీయడానికి కారణం సరైన ఇన్హేలర్ టెక్నిక్ లేకపోవడమేనన్నారు. సక్రమమైన మందుల వాడకం క్రమబద్ధంగా పరీక్షలు చేయించుకోవడం ఉబ్బసాన్ని ప్రభావవంతంగా నియంత్రించుకోవచ్చు నన్నారు. వరల్డ్ ఆస్తమా డే 2023 ద్వారా ఉబ్బసపు లక్షణాలు, రోగనిర్ధారణ మరియు చికిత్స పద్ధతులు గురించి అవగాహనను అధికం చేద్దామని అన్నారు. ఉబ్బసాన్ని తీవ్రమైన విషయంగా పరిగమించాలని మరియు లక్షణాలు వేటినైనా వారు అనుభవిస్తే వైద్య సంరక్షణ తీసుకోవాలని డాక్టర్ రాఘవేంద్రరావు కోరారు. కార్యక్రమంలో త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో రైతన్న కుదేలు

విశాలాంధ్ర - అనపర్తి : అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నకు కష్టాలు, కన్నీళ్లు తప్పడం లేదు. ఎండాకాలం కావడంతో పంటకి ఎటువంటి నష్టం ఉండదు త్వరలోనే పంట చేతికొస్తుందని ఆశగా ఎదురుచూస్తున్న వరి పండించిన రైతన్న అకాల వర్షాలతో తీరని నష్టం వాటిల్లడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఇప్పటికే భారీ పెట్టుబడి పెట్టడంతో పంట

చేతికందుతుందనుకున్న సమయంలో మండలంలో సోమవారం కూడా భారీగా వర్షం కురవడంతో రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయ్యిందని రైతన్న ఆందోళనకు గురవుతున్నారు. ఎన్ని రోజులు వర్షం కురుస్తుంది, ఎప్పుడు ధాన్యం ఆరబెట్టుకోవాలి, ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందా లేదా అనే ప్రశ్నలతో ఏమి చేయాలో పాల్పోని పరిస్థితుల్లో రైతన్నలు కుదేలవుతున్నారు..ఎప్పుడు తొలకరిలో మాత్రమే వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొనే రైతన్న ఈసారి దాళ్వా లో కూడా ఈ అకాల వర్షాలతో నష్టపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భీమవరంలో ఆర్టీసీ ఈయూ వేడుకలు

విశాలాంధ్ర-భీమవరం : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి.రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శు భాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో ఎ.పి.ప్రజా నాట్య మండలి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారామ ప్రసాద్, భీమవరం డిపో అధ్యక్షులు ఆర్.వి.రాజు,జోనల్ కమిటీ మెంబర్ బి.అరుణ, కె.వి.రావు, టి.వి.ఎస్.ఎన్.రాజు, పి.హనుమాన్, సి.పి.ఐ,ప్రజా నాట్యమండలి, ఎఐటీయూసి నాయకులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో :మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బంధం చర్లలో గుడుమూరి పాపారావు, మక్కినవారిగూడెం లో మల్లెల సత్యనారాయణ,

గంగినీడుపాలెంలో భవననిర్మాణ కార్మికులు అరుణ పతాక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి. యన్. సాగర్ కార్యక్రమాల నుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, గుడుమూరి పాపారావు ,కొండముచ్చు శ్రీ నివాస రావు కాళహస్తి సుబ్బారావు, మట్టా రామారావు, పాలగాని సత్యనారాయణ, బై గాని ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు ఆశ్రమం ఆసుపత్రిలో :మే డే సందర్భంగా అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆశ్రం మెడికల్ కాలేజీ, ఆసుపత్రి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 137వ మే డే వేడుకలు జరిగాయి. కే కృష్ణమా చార్యులు పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు

మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. నిరంతరం ఉద్యోగ కార్మిక శ్రేయస్సు ఎర్రజెండా లక్ష్యం అన్నారు. యూనియన్ కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ కనీస వేతనాలు కోసం పోరాటాలు చేయాలన్నారు. 5 సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి క్రమబద్దీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, కె ఆది నరేష్, డేవిడ్, ఆర్ శ్రీనివాసరావు, అజిత్, కే విజయ్ కుమార్ లు నాయకత్వం వహించారు.

రైతులను ఆదుకోండి మహాప్రభో!

విశాలాంధ్ర - ఆలమూరు : రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అనే మాటలు వినడానికి ఎంత బాగుంటాయో రైతులు పరిస్థితి అంత దయనీయంగా, అగమ్యగోచరంగా ఉందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ అన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామంలో కళ్ళల్లో తడిసిన ధాన్యాన్ని సుభాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రచార ఆర్భాటమే కానీ వాస్తవానికి ఈ కేంద్రాలు పనితీరు మొక్కుబడిగా ఉండటంతో రైతులకు వీటివలన ఒనగూరింది ఏమీలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే బొండాలు ధాన్యంకు కూడా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వారే సేకరించాలని తడిసిన ధాన్యంను కూడా కటింగ్ లేకుండా మద్దతు ధరకే మిల్లర్లు త్వరితగతిన సేకరించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈ గాలివానలకు నష్టపోయిన అరటి బొప్పాయి వగైరా తోటలకు తక్షణమే పంటనష్టం నమోదు చేసి పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరపున సంగీత డిమాండ్ చేశారు. ఈ, కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, జనసేన పార్టీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు, చోడిశెట్టి సత్యనారాయణ, కొనగళ్ళ శ్రీను, కొనగళ్ళ ధనరాజ్ నాయుడు, ఆళ్ళ జయరామ్, కాకి ఆదినారాయణ, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

విశాలాంధ్ర - జగ్గంపేట : కార్మిక, శ్రామిక, కర్షకుల ఓట్లతో గద్దెనెక్కిన సిఎం జగన్ కార్మికులను విస్మరించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. మైనింగ్ మాఫియాలో నూతన విధానం తీసుకొచ్చి ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వం అనుమతితో దోచుకుంటున్నారన్నారు. రైతులను విస్మరించి వారికి వ్యవసాయ యాంత్రీకరణలు ఎక్కడ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. బిసి నాయకులపై దాడులు పెరిగిపోయాయని, కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అదిరెడ్డి అప్పారావు చిట్ ఫండ్ కంపెనీ దాడులు చేశారన్నారు. ఎవ్వరూ ఫిర్యాదు చేయకున్నా అరెస్ట్‌లు చేయటం దారుణమన్నారు. జగన్ పాలన నరకాసుర పాలనగా అభివర్ణించారు. ఈ సమావేశంలో భద్రం, కొత్త కొండబాబు పాల్గొన్నారు.

చాగల్లులో భారీ వర్షం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో సోమవారం ఉదయం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. పంట పొలాల్లో రైతులు వరి ధాన్యాన్ని భద్రం చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మామిడి పళ్ళు రాలిపోవ డంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సాయం అందించాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. మండలంలో సోమవారం మధ్యాహ్నం నాటికి 32.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని మండల తహసీల్దార్ కే రాజ్యలక్ష్మి తెలిపారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముఠా కార్మికులు మే డే ను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు వెలగల రామారావు పార్టీ

జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జె. శ్రీనివాసరావు ,మట్ట రామకృష్ణ, వెలగల నాని, ఎస్ గిరి, అయినపర్తి మహేష్, రాంబాబు ,గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో : చట్ట సభలలో కమ్యునిస్టుల ప్రాతినిధ్యం పెరగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,అందుకు కార్యకర్తలందరు పార్టీ అభివృద్ధికి కృషి చేయ్యాలని పోలవరం మండల సిపిఐ కార్యదర్శి జల్లేపల్లి వెంకట నరసింహారావు (జె.వి)పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పోలవరం పంచాయతీ

కార్యాలయం ముందు గల స్థూపం వద్ద సి.పి.ఐ. జెండాను ఆయన ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జల్లేపల్లి వేణుగోపాలకృష్ణ, మండల సహాయ కార్యదర్శి తిరుమలశెట్టి రవికుమార్, జల్లేపల్లి నాగేశ్వరరావు, జలేపల్లి బాబు, కలదిండి సూరిబాబు, మర్రి వెంకటలక్ష్మి, పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రంపేటలో : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని ఎర్రం పేట గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు పేర్కొన్నారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఎర్రంపేట గ్రామంలో దుగ్గిరాల నారాయణరావు ఇంటి వద్ద సిపిఐ

జెండాను ఎగరవేసి, పార్టీ నినాదాలను పలికారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ కష్టజీవుల ఆశాజ్యోతి, పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు కొన సాగిస్తుందన్నారు. కార్మికుల శ్రమయే ఎర్రజెండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి వెంకటేశ్వర రావు ,నిమ్మగడ్డ తారక రామారావు, పొల్పో సూర్యచంద్ర రావు గ్రామ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లులో :పాలకొల్లు పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి

సుబ్బారావు సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పాలకొల్లు పట్టణ అధ్యక్షుడు ధనాల శ్రీను, ఆకుల అప్పారావు ధనాల ఏడుకొండలు, అల్లం దుర్గారావు, రౌతు రాము, నీలాపు శ్రీను, మల్లారావు, ఆకుల శ్రీను పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఆచంటలో: ఆచంట మండలం శేషమ్మచెరువు గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సీపీఐ స్థూపం వద్ద సీపీఐ ఆచంట మండల కార్యదర్శి

వేంద్ర నాగరాజు సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

పెనుమంట్రలో:మార్టేరులో ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఎఐటి యుసి పతాకాన్ని ఎఐటియుసి నాయకులు జక్కంశెట్టి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

జీలుగుమిల్లిలో: నరేంద్ర మోడీ కార్మికుల చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని జీలుగుమిల్లి సిపిఐ మండల కార్యదర్శి కొప్పుల నాగరాజు అన్నారు. కనకాపురం కామయ్యపాలెం గ్రామాలలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం ఓర్సు శ్రీను వీరంకి వెంకటేశ్వరరావు దుర్గారావు తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరవాసరంలో: మేడే స్ఫూర్తితో కార్మిక, కర్షక ఐక్యతతో హక్కుల కోసం ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వీరవాసరం లో ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పుర వీధుల గుండా ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల దీక్షా దినం మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్యతతో హక్కుల కోసం పోరాడాలని, మరిన్ని పోరాటాలకు కార్మికులు నడుం బిగించాలని, కార్మిక కర్షక సమస్యలపై ఉద్యమించాలన్నారు. కార్యక్రమాల్లో పలు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : కైకలూరు లో మేడే సందర్భంగా ది. కైకలూరు పట్టణ శ్రీ శ్యామల ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కోరుకొల్లు రోడ్ లో యూనియన్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమెల్యే దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్మిక సోదరులు తమ పిల్లలను ఉన్నత

చదువులు చదివించటానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,వారికి ఎల్లపుడు అండగా ఉంటా నని అన్నారు. ఉన్నతమైన స్థాయికి చేరేవిధంగా ప్రతి ఒక్క కార్మికుడు ప్రయత్నం చెయ్యాలని ఆ దిశ నడవాలని సూచించారు.అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న మన జగనన్నను మీరందరు ఆశీర్వదించాలని కైకలూరు నియోజకవర్గ ప్రజలందరికి ప్రపంచ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు . శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి కార్మికుని కష్టం మాకు తెలుసునని మేము కింద నుంచి పైకి వచ్చిన వాళ్ళమే అని ప్రతిఒక్కరు అన్న చెప్పిన విధంగా నడుచుకుని మీ పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తెలియచేసి మే డే శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం కోరుకొల్లు రోడ్ యూనియన్ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి కైకలూరు లో గల వివిధ ప్రదేశాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి వెంకట కృష్ణ మోహన్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, తోట మహేష్, కైకలూరు పట్టణ శ్యామల ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ కుమార్, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో: మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కై పోరాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శేషపు మహంకాళి రావు అన్నారు. సోమవారం కలిదిండి మార్కెట్ యార్డ్ నుంచి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. సెంటర్ లో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన కార్మికులపై భారాలు

వేస్తూ, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు సంపదను దోచిపెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీరవల్లి భాస్కరరావు, జక్కం శెట్టి. మేనక లక్ష్మి, బండి పుష్ప, జక్కుల మహేష్, కుడిపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను చేసిన కృషికి తోడుగా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.తాడేపల్లిగూడెం నిట్ కళాశాలకు ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవానికి సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంయుక్తంగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రూ.7.65 కోట్ల వ్యయంతో నిర్మించుకున్న పాలిటెక్నిక్ భవనాన్ని నా

చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.